


# తెలంగాణ దిశ



## భాగ్యనగరి




హైదరాబాద్ | రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్-మల్కాజిగిరి

సోమవారం 1 జులై 2024

పేజీలు : 08


# చెరువు బఫర్ జోన్‌లో స్మశాన వాటిక నిర్మాణం



GOVERNMENT OF TELANGANA
IRRIGATION &CAD DEPARTMENT

From
P.Srinivas,M.E
Deputy. Executive Engineer,
Irrigation Sub Division No.3, Medchal.

To,
1. The Tahsildar
Keesara Mandal
Medchal-Malkajgiri District.
2. The Commissioner,
Dammaiguda Municipality.

Letter. No. DEE/ISD No.3 Medchal/Nasin/2024/ /06 Dt. [illegible].06.24

Sir,
Sub:- Irrigation & CAD Department- Medchal-Malkajgiri District - Construction of Vaikunta Dhamam in the Buffer zone of Nasin Cheruvu, Dammaiguda (V) Keesara (M) - Removal of encroachments - Reg.

Ref: Telephonic complaint received from Journalist residing in the Journalist Colony, Dammaiguda on 27.06.2024.

-------- o --------

It is to inform that a telephonic complaint was received from Journalists residing in the Journalist Colony, Dammaiguda on 27.06.2024 regarding construction of Vaikunta Dhaamam in the vicinity of Nasin Cheruvu, Dammaiguda (V) Keesara (M).

In this regard, the undersigned along with the concerned Assistant Executive Engineer, have inspected the site on 28.06.2024 and it was observed that the work of raising of columns for construction of " Vaikunta Dhamam" was under progress. The Municipal work inspector was present at the site and he was instructed to stop the work immediately as the area of construction is falling inside the 30 m buffer of the tank. Further, Municipal authorities were also requested to remove all the dumped debris in the FTL/ Buffer zone of the tank. The Municipal authorities have stopped the work and informed that the debris will be removed within two days.

Therefore, the Tahsildar, Keesara Mandal is requested to instruct the concerned to take steps to removal of the above encroachments in co-ordination with our department and the Municipal authorities as no constructions are allowed in FTL/ Buffer zone of the water bodies in terms of G.O. Ms. No. 168, MA & UD Dept dt: 07.04.2012.

The Municipal commissioner, Dammaiguda Municipality is requested to stop all the construction activity in the Buffer zone and remove the debris dumped in the FTL/ Buffer at the earliest to safeguard the tank.

Encl: Google Sketch - 1 No.
Photographs - 1 No.

Yours faithfully,
Dy.Executive Engineer, I &CADD.,
Irrigation Sub Division No.3 Medchal

Copy submitted to the Executive Engineer, Irrigation Division No.1, Hyderabad for information and it is requested to address the Addl. Collector (LB), Medchal - Malkajgiri District to instruct the Revenue & Municipal authorities to remove the encroachments immediately.

Dy.Executive Engineer, I &CADD.,
Irrigation Sub Division No.3 Medchal



- స్మశాన వాటిక నిర్మాణాలను కూల్చి వేస్తాం
- స్పష్టం చేసిన ఇరిగేషన్ డిఈ శ్రీనివాస్

**కీసర, తెలంగాణ దిశ :**దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని నాసిమ్ చెరువు బఫర్ జోన్ లో స్మశాన వాటిక నిర్మాణ పనులు చేపడుతున్నారని ఇరిగేషన్ డిఈ పి. శ్రీనివాస్ పేర్కొన్నారు. చెరువు ప్రాంగణంలో చేపడుతున్న నిర్మాణాలను కూల్చివేస్తామని స్పష్టం చేశారు. ఈ మేరకు కీసర మండల తహసిల్దార్, దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్లకు లేఖ రాశారు. చెరువు ప్రాంగణంలో జరుగుతున్న నిర్మాణాలపై ఇరిగేషన్ అధికారులకు పలువురు ఫిర్యాదు చేయడంతో నీటిపారుదల శాఖ డిఈ శ్రీనివాస్, ఏఈ ప్రశాంత్, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ కిషోర్ సంఘటన స్థలాన్ని సందర్శించి జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించారు. ప్రస్తుతం స్మశాన వాటిక నిర్మిస్తున్న స్థలం పూర్తిగా బఫర్ జోన్ లోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఉత్తర్వుల కాపీలను దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్, కీసర తహసిల్దార్, కీసర ఆర్డీవో, జిల్లా కలెక్టర్లకు సమర్పించినట్లు నీటిపారుదల శాఖ డిఈ శ్రీనివాస్ తెలిపారు. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం చెరువు ప్రాంగణంలో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్ట వద్దని సూచించారు. కీసర రెవెన్యూ, నీటి పారుదల శాఖ, పోలీసు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నాసిక్ చెరువులోని బఫర్ జోన్ లో చేపట్టిన స్మశాన వాటిక నిర్మాణాలను తొలగిస్తామని అన్నారు. బఫర్ జోన్, ఎఫ్ టీఎల్ లో వేసిన నిర్మాణ వ్యర్థాలతో పూడ్చి వేస్తున్న విషయాన్ని వారు గమనించారు. చెరువు ప్రాంగణంలో నిర్మాణ వ్యర్థాలను తక్షణమే తొలగించాలని మున్సిపల్ కమిషనర్ ను కోరారు. ఇప్పటికే నాసిక్ చెరువులో జరుగుతున్న అక్రమ స్మశాన వాటిక నిర్మాణ పనులను నిలిపివేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశించిన విషయం విధితమే. చెరువు ప్రాంగణంలో జరుగుతున్న నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.

## తెలంగాణ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ లయన్స్ క్లబ్

# అధ్యక్షులుగా డాక్టర్ అన్వేష్




**కుషాయిగూడ, తెలంగాణ దిశ :** తెలంగాణ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా డాక్టర్ అన్వేష్ ఎన్నికయ్యారు ఈ మేరకు ఆదివారం లయన్స్ క్లబ్ కాప్రా, ఏఎస్ రావునగర్ ఆధ్వర్యంలో కేసరి రీజియన్ మాదాపూర్ లో ఏర్పాటు చేసిన లయన్స్ క్లబ్ సమావేశానికి లయన్ కె. హరీష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ లయన్స్ క్లబ్ ను కొత్తగా ఏర్పాటు చేసారు. దీనికి కుషాయిగూడ లోని సన్ సీడ్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కల్మారి అన్వేష్ ను క్లబ్ అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ అన్వేష్ ను క్లబ్ అధ్యక్షులుగా ఎన్నుకోవడం సంతోషంగా ఉందన్నారు. సన్ సీడ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ద్వారా ఎన్నో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి పేద ప్రజలకు వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అన్వేష్ మాట్లాడుతూ తెలంగాణ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా ఎన్నుకోవడంతో తన బాధ్యత మరింత పెరిగిందన్నారు. లయన్స్ క్లబ్ ద్వారా మరిన్ని సేవలు కార్యక్రమాలు చేసే అవకాశం లభించిందన్నారు. మరింత ఉత్సాహంతో సేవ చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కె. చిన్నారెడ్డి, సెకండ్ డిస్టిక్ గవర్నర్ కె. కృష్ణారెడ్డి, లయన్స్ క్లబ్ ఏఎస్ రావునగర్ అధ్యక్షులు కె. విజయకుమార్, కార్యదర్శి సిహెచ్. వరప్రసాద్, కోశాధికారి చందరాజు, లయన్ కె. మోహన్ రెడ్డితో పాటు కొత్తగా ఎన్నుకోబడిన లయన్స్ క్లబ్ ఆఫ్ తెలంగాణ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కె. అన్వేష్, కోశాధికారి కల్మారి రాములు, ఉపాధ్యక్షులు డాక్టర్ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాప్రా డివిజన్‌లో అక్రమ నిర్మాణాల జోరు

**కాప్రా, తెలంగాణ దిశ :** కాప్రా డివిజన్‌లో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. నిబంధనల ప్రకారం అనుమతులు తీసుకున్న మేరకు నిర్మించకుండా అదనపు అంత స్తులు నిర్మిస్తున్న అధికారులు చోద్యం చూస్తున్నారని సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగా కాప్రా చెరువు కట్ట కింద మూడు మూడు ఫ్లోర్లు వేసి రెండు భవనాలు అధికారులు స్పందించకపోవడం పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇందులో ఒక్కో బిల్డింగ్ పై ఒక్కొక్క అదనపు అంతస్తులు నిర్మిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. ఈ రెండు ఫ్లోర్లకు ఎలాంటి అనుమతులు లేవని సమాచారం అదేవిధంగా ఒక్క భవనానికి అనుమతి తీసుకుని రెండు బిల్డింగ్‌లు నిర్మిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీని వల్ల మున్సిపల్ ఖజానాకు లక్షల రూపాయల గండి పడుతుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. పైగా అక్రమ నిర్మాణాలపై ప్రశ్నిస్తే నిర్మాణదారులు తమకు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు అండదండలు ఉన్నాయనిన బెదిరింపులకు దిగుతున్నారని సమాచారం. దీనిపై వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి ఈ భవనాలకు ఏ ఏ అనుమతులు ఉన్నాయో పరిశీలించి అనుమతి లేని అదనపు అంతస్తులపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఖజానాకు గండి పడకుండా చూడాలని ప్రజలు, నాయకులు కోరుతున్నారు.

